# <u>విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్</u>

**<u>పత్రికా ప్రకటన</u>** **తేది.22-02-2017.**

ఈ రోజు అనగ ది.22.02.2017న సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు లయగా వి.ఆర్.సిద్ధార్థ కాలేజీ, చైతన్య జూనియర్ కాలేజీ, ఆంధ్రా లొయోల కాలేజీ, శారద కాలేజీ, ఎస్.ఆర్.ఆర్.కాలేజీ, కె.బి.యన్.కాలేజీ మరియు ఇతర కళాశాలల దగ్గర ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతున్న విద్యార్థుల పై తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నలడపుతున్న వారు మరియు ట్రీపుల్ రైడింగ్ చేస్తున్న 25 మంది విధ్యార్థులను పట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కె.యస్.వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించచడం జరిగింది.

ఈ సందర్భముగా శ్రీ యం.వెంకటేశ్వర్లు గారు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్-1, మాట్లాడుతూ విజయవాడ సిటీలో సగటున రోజుకి రోడ్డు ప్రమాదాలలో ఒకరు చనిపోతున్నారని, వీరిలో టూ వీలర్ రైడర్స్ ఎక్కువగా చనిపోతున్నారని తెలిపినారు. సెక్షన్ 181 మోటార్ విహనాల చట్టం 1988, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడిపితే 500 రూపాయల జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష విధంచడం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికీ వాహనం ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధంచడం జరుగుతుందని చెప్పారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం మరియు ప్రమాదం అని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రతి విహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగా ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రీసుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

తరచూ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించే వారిపై ఆధార నెంటర్ ఆధారంగా చర్యలు తీసుకుందామని తెలియజేసారు.

విజయవాడ సిటీలో ప్రతి రోజు విహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. విహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

---xx---